


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 138 బుధవారం 21-05-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## త్వరలో హైదరాబాద్, పుణ్యక్షేత్రాలకు జిల్లా కేంద్రాల నుంచి బస్సు సర్వీసులు:పొన్నం

**వేములవాడ కల్చరల్, మే 20:** త్వరలో ప్రతి జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్‌కు, అలాగే అన్ని పుణ్యక్షేత్రాలకు బస్సు సర్వీసులను నడిపేందుకు చర్యలు తీసుకుంటామని బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయ ఆవరణలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూతో కలిసి మంత్రి ముంబైకి లహరి ఏసీ స్లీపర్ కోచ్ బస్సులను మంగళవారం ప్రారంభించారు. అంతకుముందు ఆయన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలుగు ప్రజల అభీష్టం మేరకే ముంబైకి బస్సు సర్వీసులను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ మధ్య ఆది శ్రీనివాస్ ముంబాయి పర్యటనకు వెళ్లిన తరుణంలో అక్కడి తెలుగువారు ఏసీ బస్సులు ఏర్పాటు చేయాలని కోరడంతో వెంటనే తన దృష్టికి తెచ్చారని, తెలుగు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకూడదనే ఆలోచనతో 2 బస్సులను ఏర్పాటు చేశామని అన్నారు.



# కేసీఆర్‌కు పిలుపు

- జూన్ 5న విచారణకు రమ్మన్న కాళేశ్వరం కమిషన్ - హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకూ పిలుపు
- వ్యక్తిగతంగా, రిజిస్టర్డ్ పోస్టులో ముగ్గురికి సమన్లు
- కాళేశ్వరం నిర్మాణ పర్యవేక్షణపై కేసీఆర్, హరీశ్‌లకు.. - నిధుల విడుదలపై ఆర్థిక మంత్రిగా ఈటలకు..

**హైదరాబాద్, మే 20:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా కట్టిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారణకు రావాలని కోరింది. ఈ మేరకు ఆయనకు సమన్లు పంపింది. కమిషన్ ముందు జూన్ 5వ తేదీన విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది. ఆయనతో పాటు బ్యారేజీల నిర్మాణ కాలంలో నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావుకు, ఆర్థిక మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్‌కు కూడా సమన్లు జారీ చేశారు. హరీశ్‌ను జూన్ 6న, ఈటలను జూన్ 9న హాజరవ్వాలని కోరారు. మూడు పేజీల సమన్లను ముగ్గురికీ నేరుగా వ్యక్తిగతంగా పంపడమే కాకుండా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా కూడా కమిషన్ పంపింది. కమిషన్ గడువు ఈ నెలాఖరుతో ముగుస్తుండగా అనూహ్యంగా గడువును రెండు నెలల పాటు పొడిగిస్తూ సోమవారం ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. 2016లో కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల నిర్మాణం ప్రారంభమైంది. 2019 మేలో పూర్తయింది. 2016 నుంచి 2018 సెప్టెంబరు 6 వరకు నీటిపారుదల శాఖ మంత్రిగా హరీశ్‌రావు ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై విధాన నిర్ణయం కేసీఆర్ తీసుకున్నారు. బ్యారేజీల స్థలాల ఎంపిక, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల స్థలాల మార్పు నిర్ణయం కూడా కేసీఆర్‌దే. బ్యారేజీల స్థలాలను ఎంపిక చేసే క్రమంలో భూభౌతిక, భూసాంకేతిక పరీక్షలు కూడా చేయలేదని విచారణలో తేలింది. జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్‌డీఎసఏ) కూడా ఇదే విషయాన్ని నిర్ధారించింది. వానాకాలానికి ముందు, తర్వాత బ్యారేజీలను ఖాళీచేసి, బ్యారేజీలు ఏ విధంగా ఉన్నాయని నివేదికలు తయారు చేయాల్సి ఉండగా, 2023 అక్టోబరు 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీలో ఏడో బ్లాకు కుంగేదాకా మధ్యలో ఒక్కసారి కూడా చేయలేదని గుర్తించారు. 2019 మేలో బ్యారేజీలు పూర్తికాగా మేడిగడ్డ కుంగుబాటు ఘటన జరిగే వరకు కూడా ఏ సంవత్సరం కూడా ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్(ఓ అండ్ ఎం) పనులు చేయలేదని విచారణలో తేలింది. నీటి మళ్లింపు కోసం కాకుండా బ్యారేజీలను నీటి నిల్వ కోసం కట్టడమే అనర్థాలకు కారణమని కమిషన్ విచారణలో పలువురు వివరించారు. బ్యారేజీల్లో ఎక్కువ రోజులు నీటిని నిల్వ చేయడానికి కారణం ఎవరని కమిషన్ అధికారులను ప్రశ్నించగా అంతా కేసీఆర్ పేరే చెప్పారు. హరీశ్‌రావు ఆదేశాలు కూడా కారణమని కొందరు ప్రస్తావించారు. 2016-18 మధ్యకాలంలో నీటిపారుదల మంత్రి హోదాలో హరీశ్‌రావు కేసీఆర్ మార్గదర్శకంలో కాళేశ్వరం ప్రాజెక్టు పనులను పర్యవేక్షించారు. రెండో దఫా ప్రభుత్వం వచ్చాక నీటి పారుదల శాఖ కేసీఆర్ దగ్గరే ఉంది. నిధుల విడుదల సమయంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఈటల రాజేందర్ ఉండటంతో ఆయనకు విచారణకు పిలిచారు. కేసీఆర్‌కు జూన్ 5న విచారణకు హాజరవుతారా? విచారణ ప్రక్రియను న్యాయస్థానంలో సవాలు చేస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. కమిషన్ మంగళవారం జారీ చేసిన సమన్లు బుధవారం కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలకు అందనున్నాయి. హరీశ్, ఈటల విచారణకు హాజరవడానికే మొగ్గు చూపే అవకాశం ఉంది. కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారనేది తేలాల్సి ఉంది. ఛత్తీసగఢ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ల



నిర్మాణంపై జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ ముందు హాజరు కావడానికి కేసీఆర్ నిరాకరించారు. సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. తాజాగా కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరు కాలేనని, వీడియో ద్వారా విచారించాలని కేసీఆర్ కోరితే కమిషన్ సానుకూలంగా స్పందించే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. కాళేశ్వరం డ్యామ్ సేఫ్టీ సూపరింటెండెంట్ ఇంజనీర్ అమెరికాలో ఉండగా వర్చువల్‌గా విచారించారు. అదే అవకాశం కేసీఆర్‌కు ఇచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి.

## న్యాయ వ్యవస్థలో తిమింగలాలు

**జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్‌కు ఎన్నాళ్లు?**
**నేర న్యాయవ్యవస్థ సామాన్యులకేనా?**
**అంతర్గత విచారణలో పారదర్శకత ఏదీ?**
**నివేదికను బయట పెట్టాలి**
**ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్**



న్యూఢిల్లీ, మే 20: ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ మరోసారి న్యాయవ్యవస్థ మీద విరుచుకుపడ్డారు. అధికార నివాసంలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు దాచారని ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ మీద ఎందుకు ఇంతవరకు పోలీస్ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ప్రశ్నించారు. ముగ్గురు న్యాయమూర్తులతో జరిపించిన విచారణకు ఎలాంటి చట్టబద్ధతా లేదని వ్యాఖ్యానించారు. దేశంలోని ప్రతి ఒక్కరూ ఈ కేసులో ఎలాంటి చర్యలూ లేకుండా మూసేస్తారని భావిస్తున్నారని చెప్పారు. సోమవారం రాత్రి ఆయన ఢిల్లీలో ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడారు. "మన ముందు ఒక చేదు నిజం నిలబడింది. ఢిల్లీలోని ఒక న్యాయమూర్తి అధికార నివాసంలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. మార్చిలో జరిగితే ఇంతవరకు ఎఫ్ఐఆర్ లేదు. దీన్ని కూడా కాలక్రమంలో మరచిపోవాల్సి వస్తుందని జనం అనుకుంటున్నారు. ఇతర పౌరుల విషయంలో జరిగినట్లుగా నేర న్యాయ వ్యవస్థ న్యాయమూర్తుల విషయంలో ఎందుకు పని చేయడం లేదు? ఆ డబ్బులు ఎవరివి? ఎక్కడి నుంచి వచ్చాయి? లాంటి వివరాల కోసం జనం ఎదురు చూస్తున్నారు" అన్నారు. న్యాయ వ్యవస్థ కలుషితం అయ్యిందని, వర్మ కన్నా పెద్ద తిమింగలాలు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఇప్పటివరకు సరిగానే వ్యవహరించిందని, ముగ్గురు న్యాయమూర్తుల కమిటీని వేయడం ద్వారా మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖన్నా న్యాయవ్యవస్థ ఔన్నత్యాన్ని కాపాడారని చెప్పారు. జస్టిస్ గవాయ్ జస్టిస్ ఖన్నా బాటలో నడవవాలని, నివేదికను బహిర్గతం చేయాలని సూచించారు. న్యాయమూర్తుల మీద ఆరోపణలు వచ్చినపుడు అంతర్గత విచారణ జరిపే సంప్రదాయానికి జస్టిస్ వెంకటస్వామి కేసులో 1991 నాటి సుప్రీంకోర్టు తీర్పు అవకాశం ఇచ్చిందని ధన్‌ఖడ్ చెప్పారు. ఆ తీర్పును పునస్సమీక్షించాలని డిమాండ్ చేశారు. నాటి తీర్పుతో న్యాయవ్యవస్థలో జవాబుదారీతనానికి, పారదర్శకతకు పాతర వేసినట్లు అయ్యిందని వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని దేవెగౌడతో సమావేశమైన ధన్‌ఖడ్ రైతులకు ఇచ్చే అన్ని రకాల సబ్సిడీలు నగదు రూపంలో బ్యాంకు ఖాతాల్లో వేయాలని అభిప్రాయపడ్డారు. ఇతర ఏ రకాలుగా ఇచ్చినా కొంత లంచాలకు పోతుందని వ్యాఖ్యానించారు.

## లేఖలు కాదు బహిరంగ క్షమాపణ చెప్పండి

**మాజీ మంత్రి హరీష్‌రావుకు**
**మంత్రి సీతక్క డిమాండ్**



**హైదరాబాద్, మే 20:** అధికారం పోయాక మినీ అంగన్‌వాడీల సమస్య గుర్తుకు వచ్చిందా? అని మాజీ మంత్రి టి.హరీషరావును మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రిదాసరి అనసూయ సీతక్క ప్రశ్నించారు. అంగన్‌వాడీ టీచర్లకు వేతనాలపై సీఎం ఎ.రేవంత్ రెడ్డికి హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. ముందుగా బహిరంగ లేఖలు రాయడం మానుకుని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో బాధ పడ్డ ప్రజలకు హరీష్ రావు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆమె మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మినీ అంగన్‌వాడీ టీచర్ల పట్ల బాధ్యత ఉంటే పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు వారికి మెయిన్ అంగన్‌వాడీ టీచర్లుగా ఎందుకు పదోన్నతి కల్పించలేదని నిలదీశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఆర్థికశాఖ అనుమతుల్లేకుండా మొక్కుబడి జీవోలు జారీ చేసి చేతులు దులుపుకున్న చరిత్ర, అంగన్‌వాడీలకు పదోన్నతులు రాకుండా అన్యాయం చేసింది ఆయనదేనని విమర్శించారు.

# మరిన్ని గోదాములు, కోల్డ్ స్టోరేజీల నిర్మాణం

- ఆర్ఐడీఎఫ్, నాబార్డ్ నిధులను - వినియోగించండి: మంత్రి తుమ్మల

**హైదరాబాద్, మే 20:** గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (ఆర్ఐడీఎఫ్), జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డ్) నిధులను ఉపయోగించి మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో గోదాములు, కోల్డ్ స్టోరేజీల సామర్థ్యాన్ని పెంచుతూ, మరిన్ని నిర్మించాలని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో మార్కెటింగ్, ఆయిల్ ఫెడ్, వ్యవసాయశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు మాత్రమే ఉత్పత్తులను అమ్ముకునేలా రైతుబజార్లను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం మార్కెట్లు, రైతు బజార్లలో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సరిపడా పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. అలాగే మే నెలాఖరు వరకు 2 లక్షల మట్టి నమూనాల సేకరణ పూర్తి చేసి, వాటి ఫలితాలు రెండు నెలలలోపు రైతులకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా ఈసారి ఇప్పటికే లక్ష మెట్రిక్ టన్నుల జొన్నలను సేకరించామని, ప్రభుత్వానికి నష్టం వాటిల్లినా రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. రాష్ట్ర



స్థాయి కమిటీ ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్) సీఈఓల బదిలీలకు వెంటనే చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అలాగే 311 సహకార సంఘాలను ఉన్నతీకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. సహకార సంఘాలు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ)లకు సంబంధించిన అక్రమాలపై విచారణ పూర్తి చేసి, సర్‌చార్జి ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు రూ.6.38 కోట్ల రికవరీ పూర్తయిందని, ఇంకా రూ. 19 కోట్లు రికవరీ చేయాల్సి ఉందని, అలాగే 74 సంఘాల సర్‌చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు నివేదిక సమర్పించారు. పదేళ్లుగా అపెక్స్ సహకార సంఘాల ఆడిట్ ఎందుకు జరగలేదని ఆడిట్ అధికారులపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత ఆడిట్ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించారు. వానాకాలం సీజన్ ప్రారంభంకానున్న నేపథ్యంలో ఇప్పటికే 40 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు జిల్లాల వారీగా సిద్ధం చేసామని, రానున్న 10, 15 రోజుల్లో 2 కోట్ల విత్తన ప్యాకెట్లు రైతులకు అందుబాటులో ఉంచుతామని వ్యవసాయశాఖ సంచాలకులు తెలిపారు.


## సైనికుల సత్తాను తక్కువ చేసే కుట్ర

**ఆర్మీ విజయాలను కాంగ్రెస్ స్వాగతించలేకపోతోంది**
**ఇది దివాళాకోరు మనస్తత్వం: కిషన్‌రెడ్డి**



**న్యూఢిల్లీ, మే 20:** ఆపరేషన్ సిందూర్‌ను చిన్న యుద్ధం అని పేర్కొంటూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మన సైనికుల సత్తాను తక్కువ చేసి చూపించాలనుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఈ ఆపరేషన్ గొప్పదనం గురించి భారత్ సహా ప్రపంచమంతా మాట్లాడుతుంటే.. కాంగ్రెస్ నాయకులు ఎందుకు ఉలిక్కిపడుతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఆర్మీ బలోపేతాన్ని విస్మరించారని, అధికారం కోల్పోయినా ఆర్మీ సాధిస్తోన్న విజయాలను స్వాగతించలేకపోతున్నారని తెలిపారు. ఇది కాంగ్రెస్ దివాళాకోరు మనస్తత్వానికి, మానసిక రుగ్మతకు నిదర్శమని కిషన్‌రెడ్డి ఎక్స్ వేదికగా విమర్శించారు. కాంగ్రెస్‌లో విలీనం అయ్యేందుకు బీఆర్ఎస్ ఒప్పందం చేసుకుందని బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎసఎస్ ప్రభాకర్ ఆరోపించారు. ఈ మేరకు ఇరు పార్టీల నాయకుల మధ్య రాజీ కుదిరిందని అన్నారు. మంగళవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.

## మహాశక్తి మందిరానికి దేవాదాయ శాఖ నుంచి మినహాయింపును పరిశీలించండి : హైకోర్టు




**హైదరాబాద్, మే 20:** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ధర్మకర్తగా ఉన్న కరీంనగర్ జ్యోతినగర్‌లోని మహాశక్తి ఆలయానికి అనుకూలంగా హైకోర్టులో తీర్పు వెలువడింది. ఈ ఆలయాన్ని దేవాదాయ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ చేయాలని, దేవాదాయ-ధర్మాదాయ శాఖ పరిధిలోకి తేవాలని సూచిస్తూ ఆ శాఖ అసిస్టెంట్ కమిషనర్ 2016లో ఇచ్చిన నోటీసును కొట్టివేసింది. దేవాదాయ చట్టంలోని సెక్షన్ 154 ప్రకారం సదరు ఆలయానికి మినహాయింపు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు ఆ ఆలయ ధర్మకర్త బండి సంజయ్ 2016లోనే పెట్టుకున్న దరఖాస్తును పరిశీలించాలని తెలిపింది. మహాశక్తి ఆలయాన్ని చట్టప్రకారం నమోదు చేయాలని పేర్కొంటూ ఎండోమెంట్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ 2016లో ఇచ్చిన నోటీసును సవాల్ చేయడంతోపాటు ఆలయానికి మినహాయింపు ఇచ్చేలా ఆదేశించాలని ధర్మకర్త బండి సంజయ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ ఈవీ వేణుగోపాల్ ధర్మాసనం విచారణ చేపట్టింది. సంజయ్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ హంపీ విద్యారణ్య పీఠం అధిపతి విద్యారణ్య భారతి స్వామీజీ స్వతంత్ర నిర్వహణలో ఆగమశాస్త్రాల ప్రకారం ఎలాంటి లోపాలు లేకుండా నిత్యపూజలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలయంలో ఎలాంటి హుండీలు, పూజా రుసుములు లేవని, పీఠం ఏజెంట్‌గా పిటిషనర్, అతని కుటుంబ సభ్యులు ఖర్చులు సమకూరుస్తున్నట్లు తెలిపారు. మరోవైపు ఎండోమెంట్‌శాఖ అసిస్టెంట్ కమిషనర్ తరపు న్యాయవాది వాదిస్తూ.. హంపీ విద్యారణ్య పీఠం సదరు ఆలయాన్ని దత్తత చేసుకున్నట్లు ప్రభుత్వం ధ్రువీకరించలేదని పేర్కొన్నారు. సొంతంగా బండి సంజయ్ పూర్తిస్థాయి నిర్వాహకుడిగా ఉన్నారని తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. కేవలం హుండీలు, రుసుములు లేనంత మాత్రాన ప్రజల మతపరమైన సంస్థ ప్రైవేటు సంస్థ కాబోదని.. ఎండోమెంట్ చట్టం అన్ని హిందూమతపరమైన సంస్థలకు వర్తిస్తుందని స్పష్టంచేసింది. చట్టంలోని సెక్షన్ 154 ప్రకారం ఆ ఆలయానికి మినహాయింపు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని పేర్కొంటూ అసిస్టెంట్ కమిషనర్ ఇచ్చిన నోటీసును కొట్టేసింది.

## అంగన్‌వాడీలకు పూర్తి జీతం చెల్లించండి

**సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్ లేఖ**

**హైదరాబాద్/నంగునూరు, మే 20:** ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం మినీ అంగన్‌వాడీ కార్యకర్తలను అంగన్‌వాడీలుగా గుర్తించి, పూర్తి జీతం చెల్లించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సీతక్క.. మినీ అంగన్‌వాడీలను అంగన్‌వాడీలుగా గుర్తిస్తూ మొదటి సంతకం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. దీనిపై 2023 డిసెంబరు 15న ప్రభుత్వం జీవో జారీ చేసిందని.. 2024 జనవరి నుంచి మార్చి వరకు వారికి అంగన్‌వాడీ పే గ్రేడ్‌లో రూ.13,650 జీతం చెల్లించిన ప్రభుత్వం,ఆతర్వాత రూ.7,800 కు జీతాన్ని తగ్గించిందని పేర్కొన్నారు. 2025 మేలో 8 జిల్లాల్లోని మినీ అంగన్‌వాడీలకు అంగన్‌వాడీ పేగ్రేడ్ జీతాలు చెల్లించి, మిగతా జిల్లాల వారికి ఇవ్వలేదని చెప్పారు. మినీ అంగన్‌వాడీలకు ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న జీతాలను పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్‌కు బహిరంగ లేఖ రాశారు.

# గోదావరి జలాల తరలింపు రాజ్యాంగ విరుద్ధం

## తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ చలకాని వెంకట్ యాదవ్



**తొలి సమయం, మహబూబాబాద్ మే 20:**
గోదావరి పరిహక ప్రాంతంగా ఉన్న ఏజెన్సీ, ఆదివాసి గిరిజన ప్రాంతాల ప్రజలకు త్రాగు, సాగు నీరు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాలోని కృష్ణా బేసిన్ కు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తరలించడం రాజ్యాంగ విరుద్ధమని తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్, ప్రముఖ న్యాయవాది చలకాని వెంకట్ యాదవ్ అన్నారు. మంగళవారం గార్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో గోదావరి జల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గోదావరి జలాల అవగాహన సదస్సులో చలకాని వెంకట్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీతారామ ప్రాజెక్ట్ రీడిజైన్ జీవో నెంబర్ 72, మున్నేరు నీళ్లను పాలేరుకు తరలించే జీవో నెంబర్ 98 లు అసంబద్ధమైన, రాజ్యాంగ విరుద్ధమైన జీవోలని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు జీవోల రద్దు కోరుతూ గోదావరి జల సాధన సమితి తరపున తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆదివాసి ప్రాంతాల అభివృద్ధి కోసం కేటాయించిన ప్రాజెక్టులను, నిధులను మైదాన ప్రాంతాలకు లేదా అభివృద్ధి చెందిన ప్రాంతాలకు తరలించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆదివాసి ప్రాంతాల్లో నెలకొన్న అనేక మౌలిక సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు సాగు త్రాగు నీరు అందించి వ్యవసాయాన్ని అభివృద్ధి పరుస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినట్లయితే నక్సలైట్ల సమస్య తగ్గుతుందన్నారు . దీనికి భిన్నంగా ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి సాయుధ బలగాలతో మావోయిస్టులను, ఆదివాసులను అణచివేయడం సమస్యకు పరిష్కారాన్ని చూపదని తెలిపారు. ఆదివాసి ప్రాంతాలకు కేటాయించిన అభివృద్ధి నిధులు దారి మళ్లకుండా ప్రభుత్వమే తగిన చర్య తీసుకుంటూ ఆదివాసి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో జరిగిన తెలంగాణ ఉద్యమం తెలంగాణ వచ్చిన తర్వాత నీళ్ల కోసం, నిధుల కోసం వివిధ ప్రాంతాలు ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. ఆదివాసి గిరిజన ప్రాంతాల పట్ల ప్రభుత్వాల వివక్ష పూరిత నిర్లక్ష్యానికి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రత్యక్ష ఉదాహరణ అని ఆయన అన్నారు. మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఉమ్మడి సరిహద్దుగా ఉన్న ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ ఆదివాసి గిరిజన నియోజకవర్గాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం, స్థానిక మంత్రులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. 50 సంవత్సరాలుగా మున్నేరు ప్రాజెక్ట్ పెండింగ్లో ఉండగా మున్నేరు ప్రాజెక్టును నిర్మించకుండా, ఈ ప్రాంత ప్రజలకు సాగు త్రాగు నీరు ఇవ్వకుండా మున్నేరు నీటిని నాగార్జున సాగర్ ఆయకట్టుగా ఉన్న పాలేరుకు తరలించడం కుట్రపూరిత చర్యగా అభివర్ణించారు. ఆదివాసి, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రాజ్యాంగం కట్టుబడి ఉన్నప్పటికీ పాలకులు ఆదివాసి గిరిజన ప్రాంతాల పట్ల సవతి తల్లి ప్రేమను చూపడం సమంజసం కాదన్నారు. గోదావరి జలసాధన సమితి చేస్తున్న న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ఆయన తెలిపారు. గోదావరి జల సాధన సమితి చైర్మన్ విశ్వ జంపాల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గోదావరి జల సాధన సమితి నాయకులు, అఖిలపక్ష నేతలు మల్లెల రామనాథం, కట్టెబోయిన శ్రీనివాస్, గుండా వెంకటరెడ్డి, ధనియాకుల రామారావు, గుగులోత్ సక్రు, పానుగంటి రాధాకృష్ణ, వజ్రం నాగేశ్వరరావు, కత్తి సత్యం, గిన్నారపు మురళి తారక రామారావు, భూక్య హరినాయక్, అజ్మీర వెంకన్న, మాలోత్ మాన్య నాయక్, చిలక నరసయ్య, అంకెపాక కిరణ్, మల్లేల బిక్షపతి, చింతల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

## బీఆర్ఎస్ శ్రేణుల ఘాటు వ్యాఖ్యలు

**తొలి సమయం తొర్రూరు మే 20**
తొర్రూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల విలేకరుల సమావేశంలో.. పాలకుర్తి నియోజకవర్గ ప్రతి మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి వ్యాఖ్యల పై ధ్వజమెత్తారు.!భారతీయ పౌరసత్వం లేని ఝాన్సీ రెడ్డి, మాజీ మంత్రి పై బీఆర్ఎస్ పార్టీ పై అవాకులు చేవాకులు పేల్చడం , బీఆర్ఎస్ పార్టీకి దయాకర్ రావుకు రైపిల్ ,ట్రిగ్గర్ నేనే అని బెదిరించడాన్ని తీవ్రంగా ఖండించారు.! తన పార్టీ కార్యకర్తలపై తనకి ఆజమాయిషి లేదు కానీ ఎదుటి పార్టీ వారిని విమర్శించడం అవివేకం అన్నారు. ఎదుటివారిని విమర్శించడం కాదు దమ్ము.. ధైర్యం ఉంటే ఎమ్మెల్యే యశస్విని రాజీనామా చేయించి, పాలకుర్తిలో మళ్ళీ పోటీ చేసి గెలిచి తన సత్తా చూపించాలని సవాల్ చేశారు.దయాకర్ రావు పై దాడి చేసే ధైర్యం నీకు లేదు ఆయన వెంట నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరూ సైనికుల్లా ఉన్నారని అన్నారు.అనంతరం తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని సమీప పోలీస్ స్టేషన్ కి పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులందరూ మూకుమ్మడిగా వెళ్లి చట్ట పరంగా ఝాన్సీ రెడ్డి పై తగు చర్య తీసుకోవాలని ఎస్ఐ కి పిటిషన్ ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గం ప్రతి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.



# పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం

## ఐక్యతతో విజయం సాధిద్దాం - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి



**తొలి సమయం పాలకుర్తి మే 20**
పాలకుర్తి రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సంస్థాగత సన్నాహక సమావేశం మంగళవారం రోజు ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ బలమైన చరిత్ర కలిగిన పార్టీ. గతంలో ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. రాబోయే ఎన్నికల్లో మన పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా, పనిచేయాలి. ఒకే కుటుంబంగా, ఒకే లక్ష్యంతో ముందుకెళ్లితే విజయం మన సొంతం అవుతుంది, అని అన్నారు..అంతేకాకుండా, పార్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామస్థాయిలో మండల స్థాయి వరకు కార్యకర్తలు పని చేయాలని వారు సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త ఓ సైనికుడిలా నిబద్ధతతో పనిచేయాలి. ప్రతి ఓటర్లకు పార్టీ సిద్ధాంతాలు, గొప్పతనం వివరించాలి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మనం ఒక్కటిగా ఉంటే ఎవరూ మన గెలుపును ఆపలేరు,అని అన్నారు..ఈ సమావేశంలో పార్టీ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి ప్రతి మండలంలో, ప్రతి బూత్ స్థాయిలో కార్యాచరణ రూపొందించాలి. పార్టీ సూచించిన అభ్యర్థుల విజయమే మనకు లక్ష్యం. అందుకోసం ప్రతి కార్యకర్త తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలి, అన్నారు.ప్రజల మద్దతు పొందేందుకు ఇంటింటా వెళ్లి ప్రచారం చేయాలి. కాంగ్రెస్ పార్టీ పాలనలో వచ్చిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేయాలి. ఇది కేవలం ఎన్నికలు గెలవడానికే కాక, ప్రజలకు మళ్లీ విశ్వాసం కల్పించే సమయం, అని వారు స్పష్టం చేశారు..ఈ సమావేశంలో బ్లాక్, మండల అధ్యక్షుల, పలువురు మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో రానున్న ఎన్నికల రణరంగానికి ముస్తాబయ్యే అంశాలపై సమగ్ర చర్చ జరిగింది..

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

**బచ్చన్నపేట మే 20 తొలి సమయం న్యూస్**
బచ్చన్నపేట మండలంలోని బండ నాగారం గ్రామంలో అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జైశ్రీరాం.. జైజై శ్రీరాం.. రామలక్ష్మణ జానకీ.. జై బోలో హనుమాన్‌కీ అంటూ భక్తుల నినాదాలతో రామ, హనుమంతుల నామస్మరణ మార్మోగింది. గ్రామంలో హనుమాన్ ఆలయంలో గ్రామస్తులు భక్తులు మంగళ హారతులతో, కొబ్బరికాయలతో స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు, ఆంజనేయ స్వామి ఆలయంలో పూజారాలు,జంగిలి, ఆంజనేయులు, శ్రీరామ్ శర్మ లు, భక్తులచే,యజ్ఞాన్ని నిర్వహించారు, రిటైర్డ్ ఉపాధ్యాయులు కొల్ల నర్సిరెడ్డి సహకారంతో ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు, నల్ల సంజీవ్ హెూమం అయ్యే ఖర్చును అందించారు, ఆంజనేయస్వామి మాలదరణ ధరించిన స్వాములఆట పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి, అనంతరం కొల్ల నర్సిరెడ్డి, రాపల్లి చక్రపాణిలు మాట్లాడుతూ, భక్తుల సహకారంతో స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం ఆంజనేయ స్వామి ఆలయంలో యజ్ఞలు హెూమాలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు, దైవభక్తి కోసం నిరంతరం సేవలందిస్తున్న రా పెల్లి చక్రపాణి ని, గుడి ఆవరణలో ఘనంగా సన్మానించారు,అనంతరం





స్వాములు కాలినడకన కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు,ఈ కార్యక్రమంలో, కొల్ల వెంకటరెడ్డి, కొప్పురపు విప్లవ్ రెడ్డి, కొప్పురపు రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, చల్ల సురేందర్ రెడ్డి, కొప్పురపు శ్రీనివాస్ రెడ్డి,రాము మురళి, జంగిలి సాయిలు,స్వాములు, బాల్ లింగం, మల్లిపెద్ది ప్రవీణ్, బత్తిని సాయిబాబా, గౌరారం శ్రీకాంత్ దామెర సురేష్,ఈ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాత్మక ఆలోచనల పితామహుడికి ఘనంగా నివాళి

## నేతాజీ సేవాసమితి




**తొలి సమయం మహబూబాబాద్ మే 20 :**
భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త, రచయిత, మరియు జాతీయోద్యమ నాయకుడు బిపిన్ చంద్రపాల్ 93వ వర్ధంతిని నేతాజీ సేవాసమితి ఆధ్వర్యంలో మానుకోట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. నేతాజీ సేవాసమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ బిపిన్ చంద్రపాల్ భారతదేశంలో విప్లవాత్మక ఆలోచనలకు పితామహుడని, వందేమాతరం పత్రికను స్థాపించి బలంగా జాతీయవాదాన్ని దేశ ప్రజల్లోకి తీసుకెళ్లారని, తెలుగువారితో సహా ఎందరో భారతీయులను స్వాతంత్ర్య సమరమందు ఉత్తేజితులను చేశాడని,బెంగాల్ విభజనను వ్యతిరేకించి ,స్వదేశీ వస్తువుల వినియోగం, విదేశీ వస్తువుల బహిష్కరణ, జాతీయ విద్య, వితంతువు వివాహాలువంటి అంశాలను ప్రోత్సహించారు. ఆయన “పూర్ణ స్వరాజ్”, “స్వదేశీ”, “బాయ్‌కాట్” వంటి భావాలను ప్రచారం చేశారు.వందేమాతరం ఉద్యమ వ్యాప్తిలో భాగంగా రాజమండ్రిలో ఈయన ప్రసంగించిన ప్రాంతాన్ని ‘పాల్ చౌక్’ అని పిలుస్తున్నారని గుర్తుచేశారు...ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ఉప కార్యదర్శి గంగాధర్, ఆర్గనైజింగ్ కన్వీనర్ సామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# మైదం చెరువు తండా వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం కొడకండ్ల మే 20**
కొడకండ్ల మండలం మైదం చెరువు తండా గ్రామంలో నిర్వహించబడిన వివాహ రిసెప్షన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి నూతన వధూవరులు ధరావత్ రాజ్ కుమార్, అఖిల దంపతులను ప్రత్యేకంగా ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, నియోజకవర్గ యువజన నాయకులు, గ్రామ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

# జనగామ చౌరస్తా లో బహిరంగ చర్చకు సిద్ధం



**బచ్చన్నపేట మే 20 తొలి సమయం న్యూస్**
అసలు బాధితుడే కానీ వ్యక్తితో అక్రమ పిటిషన్ ఇప్పించి, నన్నే కాదు,మొత్తం కాంగ్రెస్ పార్టీనే బదునాము చేసే కుట్రలు సొంత పార్టీ నాయకులు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి విషయంలో బచ్చన్నపేట మండలములోని, కొన్నే గ్రామానికి చెందిన బాధితులు కరోళ్ల జ్యోతి w/o సంపత్ కు రావాల్సిన చెక్కును,ఇవ్వాలంటే 25 వేల రూపాయలు పట్టుకొని రండి అని, నేను కరోళ్ల సాగర్ అనే వ్యక్తికి ఫోన్ చేసి,మండల పార్టీ అధ్యక్షులు అయ్యిన నూకల బాల్ రెడ్డి చెప్పాడనేఅభియోగంతో, నాగపూరి కిరణ్ కుమార్ గౌడ్,నూకల బాలిరెడ్డి గారలమైన మా పైన జనగామ ఎస్ హెచ్ ఓ, సిఐ గారైన దామోదర్ రెడ్డి గారికి కలిసి,చెక్కులకు సంబంధం లేని వ్యక్తి అయ్యిన సాగర్ తో బలవంతంగా అక్రమ పిటిషన్ ఇప్పించడం జరిగింది.గతంలో చాలా రోజుల నుంచి, సామాజిక సేవ లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రాజలింగం కుమారుడు నాగపూరి కిరణ్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో, మరియు ఎల్ వో సి రూపంలో లక్షలాది రూపాయల విలువ చేసే చెక్కులను,వందలాది మంది లబ్ధిదారులకి,అదికూడా ఒక్క రూపాయి తీసుకోకుండా ఇవ్వడం,అందించడం జరిగిందిఇప్పుడు కిరణ్ ద్వారా మండలానికి చెందిన 2,3 గ్రామాలకు చెక్కులు ఇప్పించే పనిలో,ఒక మండల పార్టీ అధ్యక్షుడి హెూదాలో నేను, కిరణ్ దగ్గరికి వెళ్లి ఇప్పించే క్రమంలో ఏ మాత్రం చెక్కులకు సంబంధం లేని వ్యక్తి అయిన కరోళ్ల సాగర్ ను తెరమీదికి తెచ్చి,అతనితో అక్రమ పిటిషన్ ఇప్పించి, కేవలం బాలిరెడ్డి,కిరణ్ మీద మాత్రమే కాదు,కాంగ్రెస్ పార్టీనే భ్రష్టు పట్టించాలని ప్రయత్నం చేస్తూ,పతకం ప్రకారం పోలీస్ స్టేషన్ కు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు.నేను చెక్కుల కొరకు డబ్బులు డిమాండ్ చేసినట్లు జనగామ చౌరస్తా లో బహిరంగ చర్చచేసి, అంబేద్కర్ విగ్రహం సాక్షిగా రుజువు చేయాలని,అదికూడా బలవంతపు పిటిషన్ ఇప్పించిన ప్రతి నాయకుడు చొరవ చూపించాలని డిమాండ్ చేస్తున్న అని అన్నారు.ఏ వ్యక్తి అయితే పిటిషన్ ఇచ్చిండో,అతనే స్వతహాగా ఒక వీడియో చేసి నూకల బాల్ రెడ్డి నైనా నాకే పంపించి, మా బాబాయ్ కు చెక్కు వస్తుంది అంటే డిసిసి ఆఫీస్ కు వెళ్లాను, అక్కడ వారే నా సంబంధం లేని విషయంలో పిటిషన్ ఇప్పించారు, నాకేం సంబంధం లేదు,అని వివరణ ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా నిజనిజాలు ,నాయకులు ,కార్యకర్తలు తీసుకోవాలని అన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణకు పాటు పడదాం

## శివరామకృష్ణ భజన మండలి వ్యవస్థాపక అధ్యక్షులు ఏపీ రాజయ్య



**బచ్చన్నపేట మే20 తొలి సమయం న్యూస్**
బచ్చన్నపేట మండల కేంద్రం ఆర్యవైశ్య మహాసభ మండ ల అధ్యక్షులు కొత్తపెల్లి రాజ య్య స్వగృహంలో మంగళ వారం హనుమాన్ స్వాములకు భిక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా శివరామకృష్ణ భజన మండ లి వ్యవస్థాపక అధ్యక్షులు, రిటైర్డ్ సీఐ ఏపీ రాజయ్య ముఖ్యఅతిథిగా హాజర య్యారు. వందమందికి పైగా హనుమాన్ స్వాములు హాజరు కాగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ మానవుడు భక్తి భావంతో ఆధ్యాత్మిక చింతనలో గడ పాలని పిలుపునిచ్చారు. హనుమాన్ దీక్షా సమయం లో ప్రస్తుత ధైనందన జీవి తంలో భక్తుల సౌకర్యార్థం 11, 21, 41 రోజుల పాటు దీక్షను వేసుకునేలా మూడు కేటగిరీలుగా విభజించడం జరిగిందన్నారు. హనుమాన్ దీక్ష మాల ధారణ ధరించి స్వామి సేవలో తరిస్తూనే మన జీవితంలో చెడు అల వాటును వదిలేసినప్పుడే ఈ మండల దీక్షకు సార్థకత ఉం టుందన్నారు. మన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జూదం, తాగుడు ఇలాంటి చెడు అలవాట్లను దరిచేర నియ్యొద్దని సూచించారు. హిందూ ధర్మము గొప్పదనాన్ని నలుగు దిక్కుల చాటడంలో హనుమాన్ స్వాములు ముందు వరుసలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గురుస్వాములు, స్వాములు చింతల బాలయ్య, గుంటి పల్లి శ్రీనివాస్, గుంటిపల్లి మల్లికార్జున్, దొంతుల చంద్రమౌళి, నాగేందర్, రాజు, మల్లేష్, కరుణాకర్, మల్లేశం, రంగరాజు నవీన్,

## నల్ల వక్ఫ్ చట్టాన్ని తిరిగి తీసుకునే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుంద ని ఓవైసీ తెలిపారు

**తొలి సమయం వరంగల్ మే 20**
ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ సభ ప్రారంభంలో పహల్గాం ఉగ్రవాద దాడితో మృతిచెందిన భారతీయులకు, యుద్ధంలో మృతి చెందిన సైనికుల మృతికి సంతాపం గా రెండు నిమిషాలు మౌనం పాటించారు.వరంగల్ కోట మజీద్ 320 సంవత్సరాల పాత మజీద్ దానికి స్వతంత్రం రాకముందు ముస్లింలు ఎక్కడివాళ్లు అని బిజెపి వాళ్లు చెప్తున్నారు వరంగల్ కోట మజీద్ దీనికి ప్రూఫ్ అని స్వతంత్రం ముందు కూడా ముస్లింలు ఉన్నారు పరిపాలించారు మరియు ఇక్కడ ముస్లింలు నివసించారని దానికి నిదర్శనం అని ఒవైసీ తెలిపారు.వక్స్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా వరంగల్ ప్రజలు ఐక్యంగా ఉండి ఇతర పార్టీలతో కలిసి ముందుకు సాగేలా అడుగులు వేయడం అబినందనీయమని ఎంపీ అసుదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఆదివారం రాత్రి వరంగల్ ఎంజీఎం సమీప ఇస్లామియా గ్రౌండ్లో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో వక్స్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. వక్స్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఈనెల 22న మహిళలతో హైదరాబాద్ లో పెద్ద ఎత్తున సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1న ఇందిరా పార్కు వద్ద ఆందోళనలు చేపట్టను న్నట్లు పేర్కొన్నారు. సభలో బీఆర్ఎస్ నాయకులు సోహైల్, ముస్లిం మత పెద్దలు మీర్ ఇద్రిసాలీ, ఉమర్ అబేదిన్, మౌలానా ఫసీయోద్దీన్ ఖాస్మీ, జలీల్ ఖాన్, సయ్యద్ అబ్దుల్ సుబాన్, అబ్దుల్ ఖుద్దుస్, సయ్యద్ మసూద్, జుబేర్, సీపీఐ, నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.సీపీఐ నేత మాట్లాడు 25న రాష్ట్ర హ్యూమన్ చైన్ లో అసదుద్దీన్ ఓవైసీ ఎంపీ,నాయకులు మేకల రవి, గోవర్ధన్ తదితరులు పాల్గొంటారు. బహిరంగ సభలో అధిపత్య పోరుఈ బహిరంగలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకుల మధ్య అధిపత్య పోరు కనిపించింది. తమను సభా వేదికలో ప్రసంగించకుండా అడ్డుకుంటున్నారని ఇరు పార్టీల మద్దతుదారులు అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో లా బోర్డు పెద్దలు కలుగజే సుకుని వివాదాన్ని సద్దుమణిగించేలా చేశారు.సెల్ఫోన్ లైట్లతో మద్దతు వక్స్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా బహిరంగ సభకు హాజరైన ముస్లింలు సెల్ఫోన్ లైట్లు వెలిగించి మద్దతు తెలిపారు. వక్ఫ్ బిల్ సవరణ చట్టం వ్యతిరేకంగా ఈరోజు సాయంత్రం 6:00



గంటలకు బహిరంగ సభలో అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ మోదీ మరియు బీజేపీ ప్రభుత్వం అన్యాయంగా వక్ఫ్ చట్టాన్ని అమలు చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. 20 కోట్ల ముస్లిం జనాభా ఈ వాక్య చట్టాన్ని వ్యతిరేకంగా ప్రభుత్వంతో పోరాడాలని ఓవైసీ తెలిపారు.చాలా మంది చాలా మంది కలిసి ఈ చట్టాన్ని అమలు చేస్తున్నారని మోడీతో కలిసి మోడీకి భయపడి చేస్తున్నారు.ఓవైసీ వక్ఫ్ భూములను ఆక్రమించాడని అందుకే వక్ఫ్ చట్టాన్నికి వెతిరేకిస్తునాడు అని బిజెపి విమర్శిస్తుంది ఉంటే చూపించండి అని ఛాలెంజ్ చేస్తున్న వీలు ముస్లిం ఆస్తులను ఆక్రమించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు వీళ్లకు భయపడేది లేదు వక్ఫ్ ప్రాపర్టీస్ అల్లాహ్ ఒక ప్రాపర్టీస్ దానికి ఎవరు ఏమి చేయలేరు అని తెలపడం జరిగింది.

## ఎన్నికల నాటికి ప్రతికాలనీలో చుక్క నీరు నిల్వకుండా ప్రత్యేక చర్యలు

### సంక్షేమం,అభివృద్ధి సమాపాలుగా చేస్తున్నాం



**తొలి సమయం వరంగల్ మే 20**
ఒకే రోజు దాదాపు 3 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని.వచ్చే ఎన్నికల టికి ప్రతి కాలనీలో చుక్క నీరు నిల్వకుండా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు మంగళవారం రోజున నియోజవర్గ పరిధిలోని 58 వ డివిజన్ మరియు 61 వ డివిజన్ వడ్డేపల్లి,ప్రశాంత్ నగర్,సిద్ధార్థ నగర్,వెంకటాద్రి నగర్ లలో దాదాపు రూ.3 కోట్లతో ఆయా కాలనీలలో అంతర్గత రోడ్ల నిర్మాణం,సైడ్ డ్రైన్ ల నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమంలో కమిషనర్ శ్రీమతి అశ్విని తానాజీ వాకడే తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని కొబ్బరికాయ కొట్టిన ఎమ్మెల్యే నాయిని స్థానిక ప్రజల అవసరాల దృష్ట్యా సమవుజ్జీగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.వర్షాకాలంలో సమీపిస్తున్న క్రమంలో నిర్ణీత సమయంలో రోడ్లు,డ్రైన్ నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు.స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశ ారు.అభివృద్ధి కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ప్రజలు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తే ఒక్కొక్కటిగా చేసుకుంటూ వస్తున్నాయి పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి మరియు సంక్షేమం సమవుజ్జీగా చేస్తున్నామని తెలిపారు .గడిచిన పందేల్లో చాలా కాలనీలలో డ్రైన్ మరియు సీసీ రోడ్ల అవసరం ఉన్నదని క్రమేపీ మున్సిపల్ నుంచి ఆర్ అండ్ బి నుంచి నిధులను తీసుకునివస్తు పనులను చేపిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు,అధికారులు తది తరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళ వారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన

### గర్భస్థ పిండ లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్ల పై సమీక్ష సమావేశం

**తొలి సమయం వరంగల్ మే 20**
ఈ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, జిల్లా వైద్యాధికారి సాంబశివరావుగార్లు పాల్గొని జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని కమిటీ సభ్యులు తరచూ తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేయు స్కానింగ్ సెంటర్ల పై దృష్టి సారించాలని,అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా భ్రూణ హత్యలు జరగకుండా ప్రజలలో అవగాహన కల్పించుటకు జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో ఉన్న కళా జత బృందాల చే అవగాహన కల్పించాలని ఆదేశించారు.జిల్లాలో కొన్ని మండలాలలో లింగ నిర్ధారణ చేయడం వలన బాలికల నిష్పత్తి చాలా వ్యత్యాసముగా ఉంటుందని,ఇట్టి వ్యత్యాసం వలన భవిష్యత్తు తరాలకు సమస్యలు ఎదురవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. పిసిపి ఎన్డిటి ఆక్ట్ అమలులో కఠిన చర్యలు తీసుకోవాలని ప్రత్యేకించి గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పక్షుల నిర్వహణ సెంటర్లపై అనుమానం ఉన్న ప్రతి సెంటర్ పై పర్యవేక్షణ చేసి కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కోట్ల రాధాదేవి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయు వారి పైన కఠిన చర్యలతో పాటు వారిని శిక్షించడానికి కోర్టులు సహకరిస్తాయని తెలిపినారు. ఈ సందర్భంగా వరంగల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంకిత్ కుమార్ సంక్వాలే మాట్లాడుతూ పోలీస్ శాఖ నిరంతరము పర్యవేక్షణ లో ఉంటుందని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహాయం అందించడానికి సిద్ధంగాఉన్నామని వారు తెలిపినారు. మండల పరశురాములు అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మాట్లాడుతూ



గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేయకుండా ఉండాలంటే ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మామునూరు ఏసిపి తిరుపతి, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోషి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆచార్య, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,సర్కిల్ఇన్స్పెక్టర్ వెంకన్న, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వరంగల్ కాకతీయ సామ్రాజ్య 22వ వారసుడు



ఈరోజు కాకతీయ సామ్రాజ్య వారసుడు, 22వ రాజు శ్రీ కమల్ చంద్ర బంజ్ దేవ్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ భద్రకాళి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం పోచమ మైదానంలోని రాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాల వేశారు.తరువాత ఖిలా వరంగల్లోని శంభుని దేవాలయంలో కూడా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీలు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నరు

## ధాన్యం కొనుగోళ్లు, రవాణా, అంశాలపై రైతుల సౌకర్యార్థం ప్రత్యేక కంట్రోల్ రూమ్

**-ధన్యం కొనుగోళ్లు, రవాణా తదితర సౌకర్యార్థం**

**టోల్ ఫ్రీ నెంబర్ 7995050789**



**తొలి సమయం, మహబూబాబాద్ మే 20:**
జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా, కేంద్రాల నిర్వహణ సంబంధిత అంశాలపై రైతుల సౌకర్యార్థం జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ 7995050789 కేటాయించడం జరిగిందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా రైతుల సౌకర్యార్థం కు సంబందించిన అనేక విషయాలు తెలియ జేశారుషిఫ్టుల వారిగా సిబ్బంది ఈ కంట్రోల్ రూమ్ లో ఉంటారని అన్నారురైతులకు, ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన ఈ నెంబర్ లో సంప్రదించాలని, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, లు తెలిపారు, జిల్లా కలెక్టర్ గఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు ప్రారంభం అయినా రోజు నుండే ఈ కంట్రోల్ రూమ్ పనిచేయడం జరుగుతుందని, సమస్య లు వచ్చిన వెంటనే స్పందించి సంబంధిత కేంద్రాల నిర్వహకులకు తగు ఆదేశాలు జారీ చేస్తూ ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,

## డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ పథకంను యువత సద్వినియోగం చేసుకోవాలి

**-యువత ఉపాధి పొందాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి సమయం, మహబూబాబాద్ మే20:**
ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు, జిల్లా కలెక్టర్, మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో (డిఐపిసి) జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ, సమావేశం జరిగింది, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ - ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (54) మందికి రూపాయలు 1.75/- కోట్లు,షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 04 మందికి రూపాయలు 14.65/- లక్షలు, మొత్తం 1.89- కోట్ల రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (58) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడి రాయితీ మంజూరు చేయడం జరిగింది. తెలంగాణ ఐ పాస్ ద్వారా (28) యూనిట్లుకి, 30.7 కోట్ల పెట్టుబడితో అనుమతులు పొందాయి, రైస్ మిల్స్ కేసముద్రం, మహబూబాబాద్ మండలాల్లో స్థాపించుటకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు, పరిశ్రమల శాఖ ద్వారా రాష్ట్రంలోని యువతకు ప్రైవేట్ ఇండస్ట్రీస్లలో ఉపాధి కల్పించుటకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ను ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం అమలు కోసం జిల్లా స్థాయి కమిటీని నియమించడం జరిగిందన్నారు, ఈ కమిటీ ద్వారా డిట్ ఆన్లైన్ ప్లాట్ఫారం గురించి యువతలో అవగాహన కల్పించి, ఉద్యోగ అవకాశాల కోసం పోర్టల్ లో నమోదు చేయించాలని,యువత ఈ పథకం ద్వారా ఉపాధి అవకాశాలు పొంది ఆర్థిక అభివృద్ధి పొందాలని ఆయన సూచించారు,ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఎస్ శ్రీమన్నారాయణ రెడ్డి ట్రైబల్ వెల్ఫేర్, దేశీరామ్, ఎస్సి,ఈడి శ్రీనివాస్ రావు , లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, ఎంప్లాయిమెంట్ అధికారి రజిత, పట్టణ ప్రణాళిక అధికారి సాయిరాం, ఫ్యాక్టరీస్ వెంకటరమణ, ఐటిఐ ప్రిన్సిపల్, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### ఇల్లందులోఐ ఎఫ్ టి యు నిరసనలు




**తొలిసమయం, ఇల్లందు.మే, 20.**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని,కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్,స్కీమ్ వర్కర్లందర్నీ పర్మినెంట్ చేసి కనీస వేతనం నెలకు26వేల రూపాయలు ఇవ్వాలని,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, అమ్మకాలను ఆపాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ఇల్లందులో జెకె 5 ఓసి,సి హెచ్ పి లో రైల్వేసైడింగ్ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.కోల్ ట్రాన్స్పోర్ట్ కార్మికులు నిరసన ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,రాష్ట్ర సహాయకార్యదర్శి ఎండి.రాసుద్దిన్,రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు,జి యల్ బి కే ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కాపు కృష్ణ,ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి శ్రీనివాస్,ఇల్లెందు ఏరియా కమిటీ అధ్యక్షులు డి. మోహన్ రావు జిల్లా నాయకులు ఆదెర్ల అంజయ్య నాయకులు మహేందర్,బాలు, విజయ్,మోరే వెంకటేశ్వర్లు,నజీర్, నేపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణానికి ఇల్లందు నియోజకవర్గంలో కీలక సమావేశం

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య.**



**తొలిసమయం, ఇల్లందు.మే, 20.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు నియోజకవర్గానికి చెందిన ఇల్లందు పట్టణంలోని ఐతా ఫంక్షన్ హాల్‌లో 20 మే 2025 మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణానికి సంబంధించిన కీలక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పొదెం వీరయ్య %-% జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మరియు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొన్నారు.

**అలాగే టిపిసిసి ఆధ్వర్యంలో నియమితులైన జిల్లా అబ్జర్వర్లు:**

టిపిసిసి ఉపాధ్యక్షులు డా. శ్రవణ్ కుమార్ రెడ్డి,టిపిసిసి జనరల్ సెక్రటరీ శ్రీ ప్రమోద్ కుమార్ ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇల్లందు మండలం, టౌన్ మరియు టేకులపల్లి మండలాల స్థాయి కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ ప్రక్రియలో భాగంగా, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు మరియు బీ-బ్లాక్ అధ్యక్ష పదవులకు ఆసక్తి ఉన్న ఆశావహుల నుండి అధికారికంగా దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. అభ్యర్థులందరూ తమ దరఖాస్తులను పార్టీ గ్యైడ్‌లైన్స్ ప్రకారం సక్రమంగా సమర్పించారు. పార్టీ బలోపేతానికి, కార్యకర్తల అభిప్రాయాలను గౌరవిస్తూ, ఈ దరఖాస్తులను అబ్జర్వర్లకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లాలోని అన్ని కోణాలనుండి వచ్చిన పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం శ్రద్ధాభక్తులతో, పార్టీ పరిపాలనా పద్ధతులకు అనుగుణంగా, విజయవంతంగా ముగిసింది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పార్టీ పునర్నిర్మాణం పటిష్టంగా జరుగుతుందని, అందరితో కలసి నడిచే నాయకత్వం బలపడుతుందని నాయకులు ఆకాంక్షించారు.

## ఇల్లందు మండల కమిటీ ఎన్నిక. ప్యానల్ మెజార్టీ ఎక్కువ ఉన్నప్పటికీ, కమిటీని ప్రకటించని నియోజకవర్గ రాష్ట్ర పార్టీ అబ్జర్వర్.



**తొలిసమయం, ఇల్లందు.మే, 20.**

ఈరోజు టిడిపి ఇల్లందు మండల కమిటీ ఎన్నిక జరిగింది. నియోజకవర్గ రాష్ట్ర పార్టీ నుండి ఇమామ్ గారు ఎలక్షన్ నిర్వహించినందుకు వచ్చినారు. మండల ప్రెసిడెంట్ పోటీలో పుట్ట ఉపేందర్ యాదవ్- క్లింట్ రోచ్ ప్యానెల్ నుండి 105 మంది ఉన్నారు. కారు నరసయ్యవత్- రమేష్ ప్యానెల్ లో 30 నుండి 40 మంది ఉన్నారు. అందులో కూడా మండలానికి సంబంధించిన వారు, కాకుండా మున్సిపాలిటీకి సంబంధించిన వారు, కొంతమంది మరియు ఇతర పార్టీలకు సంబంధించిన వారు, కొందరు టిడిపి కి సంబంధించిన వారు కొంతమంది ఉన్నారు. పుట్ట ఉపేందర్ యాదవ్- క్లింట్ రోచ్ ప్యానెల్ మెజార్టీ ఎక్కువ ఇప్పటికి కూడా కమిటీని ప్రకటించకుండా ప్రకటించకోకుండా రాష్ట్ర పార్టీకి పంపిస్తామని చెప్పి వచ్చిన అబ్జర్వ్ వెళ్ళిపోయినారు త్వరలో ప్రకటిస్తామని చెప్పి వెళ్ళినారు ఈ సమావేశంలో వార్డు నెంబర్ పుట్ట అరుణ, నాయకులు నూతల పార్టీ వెంకటేశ్వర్లు, కోత్వాల శ్రీనివాస్, గుండ్ల మొగిలి, తోలం వెంకటస్వామి, దబ్బిడి సుదర్శన్, బియ్యాని శ్రీను ఇల్లందు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ టిడిపి నాయకులు కార్యకర్తలు క్రియాశీల సభ్యులు పాల్గొన్నారు

## వివాహ శుభ కార్యక్రమానికి 50 కేజీల బియ్యం వితరణ

**కోరం సురేందర్, మరియు భూక్యా వెంకటేష్.**



తొలిసమయం, ఇల్లందు.మే, 20. రాజారాం తండా గ్రామంలో బానోత్ శారద వివాహానికి 50 కేజీల బియ్యం వితరణ చేసిన కోరం సురేందర్ మరియు భూక్యా వెంకటేష్.కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత కళ్యాణ్, జార సమ్మక్క, జార మంగయ్య గార్ల చేతులమీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ యువ నాయకులు చింత సునీత, జరపుల శంకర్ , మరియు గ్రామ పెద్దలు గుగులోత్ రమేష్,జోగ రాములు , తదితరులు పాల్గొన్నారు.

# భరోసా సెంటర్‌కు వచ్చినప్పటి నుండి వారికి సహాయ సహకారం ఆర్థికంగా చేయూత అందిస్తాం

**జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్**



**తొలి సమయం, మహబూబాబాద్ మే 20:** భరోసా సెంటర్ ఏర్పడి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా భరోసా సెంటర్ లో, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆద్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ, బాధితులు భరోసా సెంటర్ కి వచ్చినప్పటి నుండి వారికి కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు మరియు అత్యవసర పరిస్థితులలో ఆర్థిక సహాయం ని అందించడం జరుగుతుందని తెలిపారు. మూడవ వార్షికోత్సవం సందర్భముగా, భరోసా తరుపున నలుగురు బాధితులకు తక్షణ సహాయం కింద 30,000 రూపాయలు గారి చేతుల మీదుగా అందించడం జరిగింది. మూడు సంవత్సరాల నుండి భరోసా సెంటర్, బాధితులకు అందించిన సేవలను ఉద్దేశించి భరోసా గారిని మరియు భరోసా స్టాఫ్ ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ DSP తిరుపతి రావు గారు% చంద్రమౌళి గారు,టౌన్ CI <ûవేందర్ గారు, రూరల్ సర్వయ్య గారు, రూరల్ దీపికా గారు,భరోసా సెంటర్ ఝాన్సీ గారు,షీ టీం SI సునంద గారు మరియు DWO ధనమ్మ గారు, చైర్ పర్సన్ నాగవాణి గారు, భరోసా సిబ్బంది జ్యోష్ణ,సాహిత్య, జయశ్రీ, బేబీ, పార్వతి, రేణుక, మౌనిక, సఖి మరియు షీ టీమ్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రొటెస్ట్ డే నిర్వహించిన సింగరేణి జేఏసీ సంఘాల నాయకులు

**తొలిసమయం, ఇల్లందు.మే, 20.**

కార్మికుల శ్రమ దోపిడి ని బడా పారిశ్రామిక సంస్థల కు దోచి పెడుతున్న మోడి ప్రభుత్వంఇల్లందు లో అన్ని గనులపై, డిపార్ట్మెంట్ లో కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి ప్రోటెస్ట్ డే నిర్వహించిన సింగరేణి జేఏసీ సంఘాల నాయకులు.సింగరేణి లో ఈ 20-05-205 దేశవ్యాప్త సమ్మెకు బదులుగా అన్ని గనులపై కేఓసి, జేకెఓసి, ఏరియా వర్క్ షాప్, ఎస్%ఌ%పీసీ, సిహెచ్పి లలో కార్మికుల నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రోటెస్ట్ డే నిరసన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్,ఐఎన్టీయుసి భుక్యా నాగేశ్వరరావు, ఐఎఫ్టియు భయ్యా వరప్రసాద్, సిఐటియు సిరాజ్ అహ్మద్ టిబిజికెఎస్ మహ్మద్ జాఫర్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని వారు ఆరోపించారు. దీని వల్ల ఇప్పుడు కార్మిక వర్గం అనుభవిస్తున్న అనేక హక్కులు హరించిపోతాయని వారు తెలిపారు. కార్మిక చట్టాల మార్పు వల్ల సింగరేణి కి నూతన గనులు రావడం లేదని, పని గంటలు పెంచే అవకాశం ఉందని, సమ్మె చేసే హక్కు ఉండదని, నాలుగు లేబర్ కోడ్ ల వల్ల ఉన్న హక్కులు పోతాయని వారు పేర్కొన్నారు. సింగరేణి లో కొత్త గనులు వస్తేనే మనుగడ కొనసాగుతుందని, ఉద్యోగ భద్రత ఉంటుందని వారు అన్నారు. కార్మికుల శ్రమ దోపిడి ని బడా పారిశ్రామిక సంస్థలకు మోడి ప్రభుత్వం దోచి పెడుతుందని వారు విమర్శించారు ఈ నిరసన



కార్యక్రమంలో నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, నూనె శ్రీనివాస్,దాట్ల వేంకటేశ్వర్లు, వీరన్న, శ్రీనివాస్ రెడ్డి, యుగేందర్, జక్కుల శ్రీనివాస్, అజ్మీరా కిషోర్, బాలు కుమార్, కొసూరి సత్యనారాయణ, మోహన్ రావు, బట్టు రవి,మేకల చంద్రశేఖర్, కాపు కృష్ణ,బొల్లేద్దుల శ్రీనివాస్, పైడి రాజు,టి బాలు, హూసేన్, పాపారావు, బొల్లమల్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకం అమలు కు పకడ్బందీ చర్యలు

**గిరిజన రైతుల ఆర్థిక అభివృద్ధికి ఇందిర సౌర గిరి జల వికాసం చాల ఉపయోగపడుతుంది- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి సమయం మహబూబాబాద్ మే 20:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకం అమలుకు జిల్లాలో పకడ్బందీ చర్యలు తీసుకుంటామని,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు,మంగళవారం కలెక్టరేట్ ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏటూర్ నాగారం ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్రమిశ్రా, డిఎఫ్ఓ విశాల్,సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఇందిర సౌర గిరి జల వికాసం పై సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ఆర్ఓఎఫ్ఆర్ పట్టేదారు లను మండల స్థాయి కమిటీ ద్వారా గుర్తించి భూగర్భ జల సర్వేలను నిర్వహించి, బోరు బావులు నిర్మించి, సోలార్ సిస్టం ద్వారా మోటార్స్ వినియోగంలోకి తీసుకువచ్చి డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఆర్టికల్చర్, వ్యవసాయం, సాగులోకి తీసుకువచ్చి రైతు యొక్క సమగ్ర ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా చేయడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు,ప్రభుత్వ సూచనలు ప్రకారం క్షేత్రస్థాయిలో ట్రైబల్ వెల్ఫేర్, అటవీ శాఖ, గ్రౌండ్ వాటర్, హార్టికల్చర్, అగ్రికల్చర్, గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ రాజ్, విద్యుత్, రెడ్కో, ఐటీడీఏ, రెవెన్యూ, సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా క్షేత్రస్థాయిలో ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగాలని, అటవీ భూముల పరిరక్షణ కృషి చేస్తూ అందరూ పనిచేయాలని కలెక్టర్ సూచించారు,ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి ఆసక్తి కలిగిన ట్రైబల్ ̲తులకు ఈ పథకం ఆవశ్యకతల గురిం వివరించాలన్నారు, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ప్రభుత్వ జీవో ప్రకారం ట్రైబల్ రైతులను గుర్తించి వారి అభ్యున్నతికి ఆర్థిక అభివృద్ధికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని మహబూబాబాద్ జిల్లా పరిధిలోని బయ్యారం, గంగారం, గార్ల, గూడూరు, కేసముద్రం, కొత్తగూడ, కురవి, మహబూబాబాద్, నెల్లికుదురు, మండలాలలో ప్రత్యేక సభల ద్వారా ఆసక్తి కలిగిన లబ్ధిదారులను గుర్తించాలన్నారు, సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ దేసిరామ్, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, ఎఎన్డీసీఎల్ ఎస్ఈ నరేష్, హార్టికల్చర్ మరియాన్న, ఐటిడిఏ అధికారులు రాజ్ కుమార్, వెంకన్న, వీరభద్రం, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సతీమణి మృతి

**పాడె మోసిన బిఆర్ఎస్ నాయకులు వనమా రాఘవ**





తొలిసమయం, కొత్తగూడెం మే 20 : పార్టీని నమ్ముకున్న వారికి అండగా ఉంటామని మరోసారి నిరూపించారు బిఆర్ఎస్ నాయకులు వనమా రాఘవ. ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల వీరయ్య సతీమణి మృతి చెందారు. మంగళవారం బత్తుల వీరయ్య కుటుంబాన్ని పరామర్శించిన వనమా రాఘవ త్రివేణి పార్థివదేహానికి నివాళులర్పించారు. శోకసముద్రంలో మునిగిన వీరయ్య కుటుంబ సభ్యులను ఓదార్చిన అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని స్వయంగా పాడె మోశారు. ఆయన వెంట మండల అధ్యక్షులు లావుడ్య సత్యనారాయణ, ఆత్మకమిటీ మాజీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, ఉర్దూఘర్ చైర్మన్ అన్వర్ పాషా, ఏనుగుల శ్రీను, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101